# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 13 డిసెంబరు , 2024 | పేజీలు :05


## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం రోజున ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో, ఎర్దండి గ్రామంతోపాటు మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామంలోని పలు వార్డులో ఇండ్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తి స్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట హౌసింగ్ ఈఈ, తహశీల్దార్ జి. ప్రసాద్, ఎంపిడివో చంద్రశేఖర్, కార్యదర్శులు రామకృష్ణ, మనోజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రేకుల షెడ్డు నిర్మాణానికి

# విఎన్ఆర్ రూ. లక్ష విరాళం

- ✲ హుజురాబాద్ గ్రంథాలయంలో స్టడీ మెటీరియల్ పంపిణీ
- ✲ పట్టభద్రులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ✲ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**హుజురాబాద్ గ్రంథాలయంలో అదనపు గది రేకుల షెడ్డు నిర్మాణానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి రూ.1 లక్ష విరాళం అందజేసి నిర్మాణం పూర్తి కావడంతో గురువారం ప్రారంభించారు. గురువారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మార్నింగ్ వాక్ ప్రచారానికి వచ్చినప్పుడు గ్రంథాలయ నిర్మాణానికి రేకుల షెడ్డు విషయం తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి లక్ష రూపాయలతో నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. గ్రంథాలయాల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. గతంలో గెలిసిన ఎమ్మెల్సీలు పట్టభద్రుల సమస్యలను పట్టించుకోలేదని, ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్ర సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల్లో గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రావడంతో చాలా చోట్ల తన సొంత నిధులతో సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. నిజామాబాద్ గ్రంథాలయంలో తన సొంత నిధులతో మధ్యాహ్న భోజనం, గ్రంథాలయంలో చేర్ పాడ్స్, షింటేక్ వాటర్ ట్యాంకును అందజేసినట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ నిర్మూలనకు తన కృషజ చేస్తానని, ప్రజాసేవ చేసేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ పట్టభద్రులకు స్టడీ మెటీరియల్‌ను ఆయన అందజేశారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కనకలక్ష్మి , తిప్పారపు సంపత్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గవ్వ వంశీధర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ తదితరులున్నారు.



### ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు

# బియ్యాన్ని సరఫరా చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు నిర్ణీత గడువు లోగా బియ్యం ను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయం మార్కెట్ యార్డులోని ఎంఎల్ఎస్ పాయింట్ ను జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ నుండి కేటాయించిన ప్రకారంగా పాఠశాలలు, గురుకులాలు, అంగన్వాడీలకు నిర్ణీత సమయంలో బియ్యం సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అనుమతిలేని వాహనాల ద్వారా సరుకులు సరఫరా చేయకూడదని, టెండర్ లో పేర్కొన్న వాహనాలను మాత్రమే వినియోగించాలని, వాహనాలకు జిపిఎస్ ట్యాగ్ చేయాలని తెలిపారు. పాఠశాలలకు నాణ్యత గల బియ్యంలో సరఫరా చేయాలని, బియ్యం లోడుతో వెళ్లే వాహనం దారి మధ్యలో ఎక్కడ ఆగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం కార్పొరేషన్ వెంకట్ నర్సింహ, తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్ లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గురువారం పరిశీలించారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి, పెర్కిట్‌లలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు, క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసముంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా,నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధృవీకరణ పత్రాలున్నాయా ? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్‌లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది. రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా . ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు. ఆన్‌లైన్‌లో ఎన్ని వివరాలను అప్‌లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి వారికి సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ తప్పిదాలకు తావు లేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసముంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకొస్తే అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్‌లో పొందుపర్చాలన్నారు. అర్హ కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజాగౌడ్, మున్సిపల్ కమీషనర్ రాజు, తహసీల్దార్ గజానంద్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

## డిసెంబర్ 31 లోపు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** డిసెంబర్ 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్లు జే .అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్ర స్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, తహసిల్దార్ లు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని సర్వే చేపట్టాలని, ప్రతి గ్రామానికి/ మున్సిపల్ వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ఆయన ద్వారా ఇందిరమ్మ యాప్ లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్ర కారం సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలి...

### కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు



**ప్రజాపక్షం /బాన్సువాడ:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాల రాజు అన్నారు. గురువారం బాన్సువాడ పట్టంలోని మినీస్టేడియంలో మూడురోజులపాటు జరిగిన సిఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడాకారుల అభివృద్ధి కోసం బడ్జెట్లో 200 కోట్లు కేటాయించడం జరిగిందని, గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడా టోర్నమెంట్లు ఎంతోదోహదపడతాయన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరిచినట్లయితే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సోమేశ్వర్ గ్రామానికి చెందిన సాయితేజ క్రీడాకారున్ని ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. వచ్చే సంవత్సరం క్రీడా పోటీలకు గ్రామాల నుండి క్రీడాకారులు ఎక్కువసంఖ్యలో హాజరయ్యేలా చూడాలన్నారు. క్రీడాకారులకు ఎలాంటి అవసరమున్న తాను అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, ఎంపిడివో బషీరుద్దీన్, ఎంఈవో నాగేశ్వరరావు, ఎంపివో సత్యనారాయణ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలేక్, నాయకులు అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బీన్ మోసిన్, నియోజకవర్గ అధ్యక్షులు మన్సూర్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు జగదీస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 15 టియుటిఎఫ్ మహా సభ

**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** టియుటిఎఫ్ జిల్లా మహా సభను ఈ నెల 15 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్నట్లు టియుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్, మండల అధ్యక్షులు రాజేందర్ తెలిపారు. గురువారం ఇచ్చోడ జెడ్పిసెకండరీ పాఠశాల ఆవరణలో జిల్లా మహా సభకు చెందిన కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ మహా సభకు రాష్ట్రం, జిల్లా నుంచి వివిధ విద్యా వేత్తలు, సంఘ నాయకులు ముఖ్య అథితులు హాజరవుతున్నారని చెప్పారు. జిల్లా లోనిటియుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి పాండురంగ్ తధితరులు పాల్గొన్నారు.

## మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** పట్టణ కేంద్రంలోని ప్రముఖ అడ్వకేట్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యుటర్ అవారి రమేష్ కుమారుడు గత 20 రోజుల క్రితం అకాల మరణం పొందిన విషయాన్ని సన్నిహితుల ద్వారా తెలుసుకున్న ఈఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, ప్రముఖ సిఎ ఈరవత్రి రాజశేఖర్ వారి ఇంటికెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మోర్తాడ్ మాజీ సర్పంచ్ ఎండి అజీజ్, అర్గుల్ సురేష్, నారాగౌడ్, అనుదీప్, రాజు, సాయిపాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు మెడికల్ కార్డు పొందేందుకు అవకాశం


**ప్రజాపక్షం/కాసిపేట:** సింగరేణిలో పదవి విరమణ చేసిన కార్మికులతో పాటు వారి జీవిత భాగస్వామికి వైద్య సౌకర్యం కోసం ఇస్తున్న మెడికల్ కా ర్డు పొందడానికి మరొక్క అవకాశం కల్పిస్తూ కా ంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం (నాన్ ఎగ్జిక్యూటివ్) సమావేశంలో నిర్ణ యం జరిగింది. సోమవారం రాయపూర్ లో జరిగిన ఆరవ బోర్డు సమావేశంలో దీనితోపాటు మరో 12 అంశాల పైచర్చ జరిగింది. అందులో ముఖ్యంగా ఇంతవర కు మెడికల్ కార్డు పొందని విశ్రాంత బొగ్గు గని కార్మికులు మెడికల్ కార్డు పొందుటకు మరొక అవకాశాన్ని 31. 03.2025 వరకు 60 వేల రూపాయల కాంట్రిబ్యూషన్ తో ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే మెడికల్ కార్డు ఉన్న స భ్యులు రీయంబర్స్ మెంట్ క్రింద పెట్టుకున్న బి ల్లులను 45 రోజులలోపు చెల్లించాలని నిర్ణ యం తీసుకున్నారు. ఈ స్కీములో కలిగి ఉన్న సభ్యులు ఎవరైనా, ఈ స్కీము నుండి వై దొలగాలనుకుంటే వారికి కొన్ని షరతులతో అవకాశాన్ని ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ స్కీములో సభ్యులుగా ఉన్నవారు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుటకు ప్రస్తుతం ఉన్న పద్ధతులతో పాటు ఈమెయిల్ ద్వారా కూడా అంగీకరించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కోల్ ఇండియా దాని అనుబంధ బొగ్గు కంపెనీల నుండి ఐదుగురు ప్రతినిధులు పాల్గొనగా, నాలుగు జాతీయ కార్మిక సంఘాలైన బిఎంఎస్, హెచ్ఎంఎస్, ఎఐటియుసి, సిఐటియుల నుండి ఒక్కొక్కరు పాల్గొన్నారు.




## శ్రీచైతన్య పాఠశాలలో నాసా కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి. చక్రపాణి చేతుల మీదుగా నాసా కిట్ల పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ జోబిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసా ప్రాజెక్టులో పాల్గొనే 29 మంది విద్యార్థులకు కిట్లను అందించడం జరిగిందని, అంతరిక్షంలో కాలనీలు, హోటళ్ళు, అస్టాయిడ్ మైనింగ్‌లు ఎలా చేపట్టాలో సంబంధిత వివరాలపై ప్రాజెక్టులను రూపొందించి జనవరి మాసంలో నాసాకు అందించడం జరుగుతుందని తెలపారు. నాసా ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వర్ రావు, నాసా ఇంచార్జ్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డుకు స్పీడ్ బ్రేకులు..



**ప్రజాపక్షం/నేరడిగొండ:** సామాజిక సేవలో భాగంగా లైవ్ జిల్లా కుంటల వాటర్ పాల కి వెళ్లే రహదారిలో ప్రమాదం జరగకుండా వాహనాల రాకపోకలకు వేగం తగ్గించుకునేందుకు సొంత ఖర్చులతో శ్రీసేవ పబ్లిక్ స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్ వేయించినట్లు జాదవ్ మహేందర్,తెలిపారు.జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన పాఠశాలలు,కళాశాలలు,కేజీబీవీ గురుకుల,ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి.సర్వీస్ రోడ్డు పై వాహనాలు వేగంగా వెళ్తున్నాయని పాఠశాల కళాశాల విద్యార్థులకు అటువైపు వెళ్లే గ్రామ ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రహించి స్పీడ్ బ్రేకర్ పనిని స్వయంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా లైవ్ జిల్లా అధ్యక్షున్ని పలువురు అభినందించారు.

## జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గౌతమ్,అధ్యాపకులకు పలు సూచనలు తెలియజేస్తూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని నిత్యం విద్యార్థుల హాజరు నమోదు చేయాలని వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థుల హాజరు శాతం. పెంచాలని కళాశాల రాని విద్యార్థులకు సమాచారం అందించి రప్పించే ప్రయత్నం చేయాలని ఇటీవల ఇంటర్ బోర్డుకు కొత్తగా కార్యదర్శి నియమితులయ్యారని వారి ఆదేశాల మేరకు ప్రతి కళాశాల యందు తల్లిదండ్రులు పోషకుల సమావేశం నిర్వహించడం విద్యార్థులకు భవిష్యత్తు మార్గ నిర్దేశాలు తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు.ప్రతి విద్యార్థి 90 రోజుల ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే.గౌతమ్,విట్టల్,ప్రమీలారాణి,జి.శ్రీనివాస్,నవీన్,చిన్నయ్య పాల్గొన్నారు.

## ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/ముధోల్:** ముధోల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా ఎస్ఐ బాధ్యతలను సిఐ గా ఉన్న మల్లేష్ అదనపు బాధ్యతలను ఇంచార్జ్ ఎస్ఐ గా విధులు నిర్వహించారు.ఖాళీగా ఉన్న ఎస్ఐపదవిలో గురువారం కె.సంజీవ్ కుమార్ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.బుధవారం మండల కేంద్రంలో జరిగిన దాడిని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పి జానకి షర్మిల వెనువెంటనే స్పందించి ఖాళీగా ఉన్న ఎస్ఐ పోస్టును భర్తీ చేశారు.ప్రజల శాంతి భద్రతకు ఎల్లవేళలా కృషి చేయడమే తన మొదటి ప్రాధాన్యతనని నూతనఎస్ఐ తెలిపారు.గతంలో ఈయన నిర్మల్ టౌన్‌లోఎస్ఐగా విధులు నిర్వహించి బదిలీపై ముధోల్ కి వచ్చారు.శాంతి భద్రతల పరిరక్షణలోభాగంగాప్రజలుసైతంపోలీసులకుసహకరించాలనికోరారు. ఈకార్యక్రమంలోసిఐ మల్లేష్,స్థానిక పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

## యువజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొప్పు సుమన్



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్:** మండలంలోని యువజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొప్పు సుమన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను జై భీమ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచిర్యాల ఎంఎల్ఏ పిఎస్ఆర్ తో సహా తనను ఎన్నుకొన్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్, జై భీమ్ సైనిక్ దల్ మండల అధ్యక్షులు నరేష్, జై భీమ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి అజయ్, వంశీ, దినకర్, అశోక్, జానీ, రాకేశ్, విలాస్, శ్రవణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎంను కలిసిన హెచ్ఎంఎస్ నాయకులు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణను హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, శ్రీరాంపూర్ కమిటీ తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురువారం హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా కమిటీని అన్ని గనుల పిట్ కార్యదర్శులను జిఎంకు పరిచయం చేశారు. అనంతరం ఏరియాలో కార్మికుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి అనిల్ రెడ్డి, ఏరియా నాయకులు, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్‌ల ప్రత్యేక ప్రవేశముల గడువు పెంపు

**ప్రజాపక్షం/దండేపల్లి:** 2024–2025 విద్యా సంవత్సరానికి ఓపెన్ 10, ఇంటర్ లో ప్రత్యేక ప్రవేశముల గడువును ఈ నెల 16 వరకు పొడగించినట్లు దండేపల్లి ఉన్నత పాఠశాల సమన్వయకర్త శ్రీనివాస్, సహా సమన్వయకర్త సంగర్స్ రాజేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది చివరి అవకాశమని అబ్యాసకులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రవేశం పొందు వారు 8309769067 లో సంప్రదించాలని వారు సూచించారు.

## ట్రెసా ప్రధాన కార్యదర్శిగా తహసీల్దార్ సుమన్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ట్రెసా ప్రధాన కార్యదర్శిగా ముత్తారం మండల తాసిల్దార్ సుమన్ ఎన్నిక కావడం పట్ల తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ షఫీ మహమ్మద్,సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్ తోపాటు ఆర్ ఐ లు రాజబాబు,శ్రీధర్ తోపాటు రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో తాసిల్దార్ సుమాన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈనెల11వ తేదీన ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్,పి రాజ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ అధ్యక్షతన జిల్లా ట్రెసా కార్యవర్గము అడక్ పద్ధతిలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా ఎం.మహేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముత్తారం తాసిల్దారుగా పనిచేస్తున్న సుమన్,అసోసియేట్ ప్రెసిడెంట్ గా జగదీశ్వర్ రావు ను పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ట్రెసా రాష్ట్ర సంఘం నాయకులు, పెద్దపల్లి జిల్లా రెవెన్యూ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇపాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలి



ప్రజాపక్షం/మల్లాపూర్:మండల వ్యాప్తంగా ఉన్న ఎరువుల డీలర్స్ ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరపాలని కోరుట్ల ఏడిఏ దండ రమేష్ అన్నారు. ఈ మేరకు చిట్టాపూర్, సాతారం, వేంపల్లి, సిర్పూర్ గ్రామాలలో ఎరువుల దుకాణాలను గురవారం తనిఖీ చేశారు. యూరియా కోసం రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారిణి లావణ్య రైతులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన జువ్వాడి



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈఏడాదిలో ఇబ్రహీంపట్నం మండలంలో వివిధ గ్రామాల అభివృద్ధికి రూ.లు 8కోట్లు ఇప్పటికే మంజూరు చేశానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలంలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.లు 40 లక్షల 50 వేలు మంజూరు చేస్తూ వివిధ గ్రామాల కుల సంఘాల సభ్యులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడకు ఎస్‌డిఎఫ్ నిధులు రూ.లు ఐదు లక్షలు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజన్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు దుదిగాం గంగాధర్, ఎఎంసి చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి , కొత్తూరు గ్రామ శాఖ అధ్యక్షులు సల్ల పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్ల తుది జాబితాపై సమావేశం

ప్రజాపక్షం/అంతర్గాం: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ల తుది జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో ఎమ్పీడీవో అలీం గురువారం సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా ఎంపిక చేసిన పోలింగ్ స్టేషన్లు, కల్పిస్తున్న సదుపాయాలు, ఏర్పాట్లకు సంబంధించిన అంశాల గురించి అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంద్రు హన్మాన్‌రెడ్డి, సిపిఐ(ఎం) నాయకుడు ఎ.నర్సింగరావు, కార్యాలయ పర్యవేక్షణాధికారి కరుణాకర్‌లు పాల్గొన్నారు.

# కాకతీయ కళాశాల ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :జిల్లా కేంద్రంలోని కాకతీయ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్, కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ రిజిస్ట్రర్లన్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లిన విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావితం చూపిస్తాయని, జాగ్రత్తగా ప్రతి అంశాన్ని క్రోడీకరించాలన్నారు. విద్యార్థుల డేటాను సరి చేసుకునేందుకు, సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫొటో, సంతకం తప్పిదం దొర్లిదే సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని, క్షుణ్ణంగా పరిశీలించి డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమీషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ అన్నారు. కళాశాల ఆవరణతో పాటు తరగతి గదులను, ప్రయోగశాలలను, కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ల నిర్వహణ, పాలనాపరమైన అనుమతులు, పరీక్ష ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్ట్రర్లను తనిఖీ చేశారు. సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సూచించిన మేరకు ప్రణాళికాబద్ధంగా బోధన, నిర్వహణ జరగాలని ఆదేశించారు.

## సమష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి ఆర్‌జి-3 జి.యం





ప్రజాపక్షం/రామగిరి :నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో, భద్రతతో విధులు నిర్వహించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.సింగరేణి వ్యా ప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిలో గురువారం నిర్వహించిన కార్యమాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ నిర్దేశించిన వార్షిక ల క్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యం త్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉ త్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ స మావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్ర గతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువ ంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అ భివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువం టి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరి ంచారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నా యకులు యం.రామచంద్రరెడ్డి, ఎ.రామారావు, అధికారు ల సంఘం అధ్యక్షుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రెటరిలు ఆర్ .మనోహర్, ఎ.ఎల్లయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద ఘటనలో వ్యక్తికి జైలు శిక్ష

ప్రజాపక్షం/ గొల్లపల్లి : రోడ్డు ప్రమాదం ఘటనలో రెండు సంవత్సరాలు జైలు శిక్ష, 5000 లు జరిమాన విధిస్తూ సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. వినీల్ కుమార్ తీర్పును ఇచ్చినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన గట్టు తిరుపతి (36) తన ద్విచక్ర వాహనంపై 18 112018 రోజున ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో అబ్బ పూర్ గ్రామ శివారులో రెబ్బనపల్లి గ్రామానికి చెందిన జీలకర్ర రాజయ్య తన టు వీలర్ బండిపై ఇద్దరిని కూర్చోబెట్టుకొని బండిని అజాగ్రత్తగా అతివేగంగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో తిరుపతి కింద పడటంతో తలకు తగిలిన తీవ్ర రక్త గాయాల వలన అక్కడికక్కడే మరణించాడని మృతుడి భార్య గట్టు రమాదేవి అలియాస్ శ్యామల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేశారు. ఒక వ్యక్తి మరణానికి, ఇద్దరు వ్యక్తుల గాయాలకు కారకుడైన నిందితుడు జీలకర్ర రాజును కోర్టులో ప్రవేశ పెట్టగా సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వినీల్ కుమార్ నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, 5000 జరిమాన, 50 వేల నష్టపరిహారం విధించారు. సాక్షుల తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజని వాదించారు. నిందితుడికి శిక్ష పడటంలో సాక్షాలను సకాలంలో కోర్టులో హాజరు పరిచిన ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్యలనుజిల్లాఎస్‌పి అశోక్ కుమార్ అభినందించారు.

## మత్తు పదార్థాలతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం




ప్రజాపక్షం/హాజీపూర్:విద్యార్థులు యువత మత్తుకు బా నిస అవ్వకూడదని, మత్తు పదార్థాలతో విద్యార్థుల భవిష్య త్తు నాశనం అవుతుందని, క్రీడలపై ఎక్కువగా ఆసక్తి పెం చుకోవాలి ఆవాస విద్యాలయం ప్రిన్సిపల్ రావుల రా మన్న అన్నారు. గురువారం యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వ్యవతిరేక పోస్టర్లను ఆ యన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూ రంగా ఉండి తమ లక్ష్యాలను సాధించడం కోసం కష్టపడాలని తెలిపారు. చేడు వ్యసనాలకు ఎల్లప్పుడు దూరంగా ఉండి, తమ లక్ష్యాల వేటలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. మానసిక స్థితి బాగా లేక అలవాటైన చెడు వ్యసనాలతో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మల్లేష్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్ళు మూడు రోజులు నిలిపివేత

### మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్

ప్రజాపక్షం/ జైనూర్ :జైనూర్ లో 3 రోజులు సిసిఐ కేంద్రాల వద్ద పత్తి కొనుగోళ్ళు నిలిపివేస్తున్నట్లు జైనూర్ మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లులలో పత్తి నిల్వలు అధికం కావడం తో మూడు రోజుల పాటు పత్తి కొనుగోళ్ళు నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కోన్నారు. శుక్రవారం, శనివారం, ఆదివారం రైతులు పత్తిని కేంద్రాల వద్దకు తీసుకురావద్దని ఈ సందర్భంగా తెలిపారు. తిరిగి సోమవారం పత్తి కొనుగోలు ప్రా రంభిస్తామని తెలిపారు. ఈ విషయానికి రైతులు గమనించాలని కో రారు.

## జర్నలిస్ట్‌పై దాడి అమానుషం..



ప్రజాపక్షం/ఖానాపూర్ :విధి నిర్వహణలో భాగంగా న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన న్యూస్ విలేకరి పై దాడికి పాల్పడిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని ఖానాపూర్ ప్రెస్ విలేకరుల ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహిసీల్దార్ శివరాజ్ కు మెమోరాండం ఇచ్చిన ప్రెస్ విలేకరులు,న్యూస్ కవరేజ్ కి వెళ్లిన రిపోర్టర్ల పై ఇలా దాడులు చేయడం సరైన చర్య కాదని,విలేఖరి పై దాడి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విలేకరులు నాగరాజు,లక్ష్మీ నారాయణ,దేవేందర్,శేఖర్,లక్ష్మ ణ్,నరేష్,తదితరులు ఉన్నారు.

## అడిషనల్ ఎస్పిని కలిసిన ట్రస్మా అధ్యక్షులు..



ప్రజాపక్షం/సోన్ :నిర్మల్ జిల్లా నూతన ఎఎస్పిగా నియమితులైన ఉపేందర్ రెడ్డిని నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు శ్రీ గొల్లపల్లి శ్రీనివాస్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఇదివరకు డి.ఎస్.పి గా నాలుగు సంవత్సరాలు సేవలందించిన అనుభవం,ఆ సమయంలో ప్రజలతో వమేకమై ప్రజల సమస్యలను తీరుస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సోన్ మండల జెడ్పిటిసి జీవన్ రెడ్డి,ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు.

## సిఎం కప్ విజేతలకు బహుమతులు అందజేత..



ప్రజాపక్షం/లోకేశ్వరం :లోకేశ్వరం మండలం లోని పంచగుడి ధర్మోర పాఠశాలలోని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది ఆటల పోటీలో భాగంగా జిల్లా స్థాయి కోకో పోటీల్లో పాల్గొనేందుకు నలుగురు విద్యార్థులు స్రవంతి టెన్త్ క్లాస్ సవిత,స్వప్న దీక్ష ఏడవ తరగతి విద్యార్థినిలు జిల్లా స్థాయి వాటిలో ఎంపికైనట్లు స్కూల్ హెడ్మాస్టర్ సుభాష్ తెలియజేశారు.అలాగే గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ శారద భాస్కర్ ఎల్లన్న గంగాధర్,గ్రామస్తులు కోకోలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేపట్టాలి

ఎన్‌టిపిసి కొత్త ప్రాజెక్టుల నిర్మాణాలకు ముందే...

✻ ఇన్నేళ్లుగా నిర్వాసిత, ప్రభావిత గ్రామాలపై నిర్లక్ష్యం

✻ రూ.600 కోట్ల సిఎస్ఆర్ ఫండ్ చెల్లింపుకై కాంగ్రెస్ డిమాండ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసి సంస్థ కొత్తగా నిర్మిస్తున్న విద్యుత్తు థర్మల్ కేంద్రాలకు ముందుగా రామగుండం నియోజకవర్గంలోని ఎన్‌టిపిసి భూనిర్వాసిత, ప్రభావిత గ్రామాల్లో సిఎస్ఆర్ ద్వారా సామాజిక అభివృద్ధి పనులు చేపట్టాలని, ఇందుకోసం రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్‌టిపిసి , రామగుండం పట్టణ అధ్యక్షులు ఆసిఫ్‌పాషా, ఈదునూరి హరిప్రసాద్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఎన్‌టిపిసి కృష్ణానగర్‌లో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్‌టిపిసి సంస్థ పరిశ్రమల చట్టం ప్రకారం ఏ పనులు చేయకుండా తన విద్యుత్తు కేంద్రాలను నిర్మించుకుంటూ పోతున్నదని విమర్శించారు. చట్టప్రకారం ఇప్పటివరకు చెల్లించాల్సిన రూ.600 కోట్ల సిఎస్ఆర్ ఫండ్‌ను వెంటనే ఇవ్వాలన్నారు.ఎన్‌టిపిసి ప్రస్తుతం నిర్మించే 3x800 మెగావాట్ల యూనిట్లు నిర్మించే ముందే గ్రామాల్లో రోడ్లు, కాలువలు, తాగునీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. కొత్త ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వాటి నిర్వహణను ఎన్‌టిపిసి చేపట్టాలన్నారు. ఇప్పటికే నిర్మించిన, నిర్మాణం చేయబోతున్న యూనిట్లలో స్థానిక నిరుద్యోగ యువతకు మొదట ప్రాధాన్యతగా ఉపాధి కల్పించాలన్నారు. ఉద్యోగాల భర్తీకి సంస్థ, నిర్మాణ కంపెనీలు అధికారిక ప్రకటన చేస్తూ పారదర్శకతతో ఉండాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు గేట్‌పాస్ 3 నెలలు పొడగించాలని, హెల్త్ అలవెన్స్, ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలన్నారు. వారి కుటుంబసభ్యులకు, పిల్లలకు ఉచిత విద్య, వైద్యం ఇవ్వాలన్నారు. సోలార్ ప్లాంటు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలన్నారు. ఎల్కలపల్లి అనుసంధాన రోడ్డుకు సంబంధించి గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బంది పెట్టవద్దన్నారు. మహిళా సాధికారిత చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు ముందే వీటిపై అధికార ప్రకటన చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మడిపెల్లి మల్లేష్, బెంద్రం రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, తూము పద్మ, ముచ్చకుర్తి రమేష్,వాసు,మామిడాల రాజేశం, తిరుపతి యాదవ్, ఓదెల మొగిలి, కోలుగురి యాదగిరి, సరిత, సాయి ప్రసన్న, సురేష్, జాల అవినాష్, రణధీర్, రాములు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సిఎం కప్ క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ పోటీలను తహసీల్దారు తూము రవీందర్, ఎంపీడీవో అలీంలు ప్రారంభించారు. పలు గ్రామాల నుంచి 100 మంది విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు శోభారాణి, తిరుపతి, రంజిత్‌లు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన టీటీఎస్ అంతర్గాం, పొట్యాల పాఠశాలల విద్యార్థులకు పత్రాలు, పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం..

**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఒ శివకుమార్ అధ్యక్షతన ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గతంలో రాజకీయ పార్టీల నాయకులు,ఓటర్ల నుండి స్వీకరించిన అభ్యంతరాలను సరిచేసి తుది ఓటర్ జాబితాను వెలువరించామని ఎంపిడిఒ తెలిపారు.మొత్తం 19 గ్రామ పంచాయతీల్లో 166 వార్డులుగా ఓటరు జాబితా వెలువడిందని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు గాను నూతన ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు.ఉన్నతధికారుల ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటరు జాబితాను రూపొందించడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు పలు సూచనలు,సలహాలు తీసుకున్నామన్నారు.సమీక్ష సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోబిజెపి పార్టీల నాయకులు కోరి పోతన్న,కాసారం శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్,పాల్గొన్నారు.

## అట్టహాసంగా మున్సిపల్ స్థాయి సిఎం కప్ పోటీలు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ మున్సిపల్ స్థాయి సిఎం కప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక గిరిజన క్రీడ పాఠశాలలో మైదానంలో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను కొమురం భీమ్ ఆసిఫాబాద్ అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను వెలికి తీసి రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయడమే ఈ సిఎం కప్ క్రీడల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండే ఆటలాడుతూ చక్కని భావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ పోటీలలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుండి క్రీడాకారులు 300 మంది అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, తదితర క్రీడాంశాలలో పాల్గొనున్నారని, ఇందులో నుండి 170 మంది క్రీడ కారులను జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడాల అధికారి బండ మీనారెడ్డి, ఎసిఎంఒ ఉద్ధవ్, ఎంఇఒ సుభాష్ రాథోడ్, గిరిజన క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగు, వ్యాయమ ఉపాధ్యాయులు విద్యాసాగర్, మధుసూదన్, శారదా, తిరుపతి, భవ్య కోచ్ విద్యాసాగర్, తిరుమల్, పిఇటి సాయి, చిన్నక్క, పాల్గొన్నారు.

## టెండర్ ప్యాడ్‌కు పేమెంట్ డిసెంబర్ 31 వరకు చేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** టెండర్‌ప్యాడ్‌కు పేమెంట్ డిసెంబర్ 31వరకు చేయాలని రాష్ట్ర చీఫ్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శశిధర్ రాజ్ అన్నారు. జిల్లాలో ఐడీఓసీ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రబీ 202223కు సంబంధించిన టెండర్ ప్యాడి లాట్1, లాట్2, లాట్ 12లకు సంబంధించి పేమెంట్ చేయుటకు 31న చివరి తేదీ అని, ఆ లోపు క్లియర్ చేయుటకు తగు సూచనలు చేశామన్నారు. సమావేశంలో శశిధర్‌రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఓఎస్‌డీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ అధికారి ఏసీఎస్ఓ, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కొన్ని రైస్‌మిల్స్ తిరుమల శ్రీనివాస ఇండస్ట్రీస్ ఖానాపూర్ సిద్ధమయ్య రైస్ ఇండస్ట్రీస్ శ్రీనగర్, శ్రీలక్ష్మీ నర్సింహా నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ అశోక్‌ఫారంలలో తనిఖీ చేశారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళా బృందం అవగాహన

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:** సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళా బృందం ద్వారా పెంచికల్ పెట్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కొమురయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిఎస్‌పి ప్రభాకర్ రావు పర్యవేక్షణలో పెంచికల్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లా పోలీసు కళాబృందం వారు నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, గంజాయి నివారణ పై అవగాహన, సిసి కెమెరాల ఆవశ్యకతపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కొమురయ్య మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే వెంటనే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు తెలుస్తోందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయసహకారులు ఉంటాయని అన్నారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచందర్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వంగల కర్ణ

**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది వంగల కర్ణ ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్‌టిఐడిపార్ట్మెంట్స్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ గురువారం రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్‌చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ శ్రీ పొన్నం అశోక్ గౌడ్‌కి, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్‌కి ధన్యవాదాలు తెలుపుతూ లీగల్ సెల్ సేవలు ప్రతి కార్యకర్తకి అందేలా, గత ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ కార్యకర్తల పైన నమోదు అయిన తప్పుడు కేసులు విచారణలో, కార్యకర్తలకి ఎటువంటి న్యాయ సహాయం చేయడంలో అయిన లీగల్ సెల్ ప్రముఖ పాత్ర వహిస్తుంది, కావున ప్రతి కార్యకర్త లీగల్ సెల్ సేవలు వినియోగించుకోగలరు అని న్యాయవాది వంగల కర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కొన్నూరు రంజిత్ గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా 23 ఏండ్లుగా సర్వ శిక్షలో విధులు రకాల సిబ్బందికి సమాన వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పాతూరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సర్వ శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద సర్వ శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ శ్రమ దోపిడికి గురి అవుతున్న వీరికి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని, సర్వ శిక్షలో పని చేస్తున్న సిబ్బంది సేవలు క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పార్వతి తిరుపతి, వేములవాడ ఆర్బన్, రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టాలి

ఎంపిడిఒ,తహసీల్దార్..



**ప్రజాపక్షం/ముధోల్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని,ఎంపీడీఓ శివకుమార్,తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఎంపిడిఓ శివ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు లేవని దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు సంబంధించి పూర్తి సర్వే నిర్వహించి,వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలన్నారు.ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వేయర్‌ను కేటాయించడం జరిగిందని,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.సర్వేలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** మద్యం త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సిఐ అనిల్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ,రాంగ్ రూట్ లో ప్రయాణం నేరమని, వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడిపితే ఇటీవల కోర్టులో ప్రవేశ పెట్టగా జైలు శిక్ష విధించారని ఎస్ఐ పేర్కొన్నారు. వాహనాలను నడిపేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడి కుటుంబ పరంగా, ఆర్థికపరంగా నష్టపోతారని సూచించారు. వాహనాలను జాగ్రత్తగా నడిపి క్షేమంగా గమ్యం చేరాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు. ఎస్సై రవికాంత్ సిబ్బంది సంజీవ్, మహేష్ తదితరులుపాలుగొన్నారు.

నేషనల్ హైవేలో భూములు కోల్పోయే రైతులు సాగు చేయవద్దు

**ప్రజాపక్షం/ముత్తారం :** మంచిర్యాల, వరంగల్ నేషనల్ హైవే రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని నేషనల్ హైవే రహదారి నిర్మాణ క్రమంలో భూములు కోల్పోతున్న సంబంధిత భూముల్లో రైతులెవ్వరు పంటలు వేయవద్దని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్, మైదం బండ, సర్వారం, పోతారం, లక్కారం, కేశనపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఎవరు భూముల్లో ఎటువంటి పంటలు వేయవద్దని మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. నేషనల్ హైవే పనులు త్వరలోనే ముత్తారం మండలంలో మొదలవుతాయని భూములు కోల్పోయే వారికి ఇప్పటికే పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు అలాంటి భూముల్లో ట్రెంచ్ తవ్వకాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు.

# జాతీయస్థాయి చెస్బోబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జగిత్యాల విద్యార్థులు


**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** చెస్బోబాల్ క్రీడా చాలా ప్రాముఖ్యమైనదని మరియు క్రీడా ద్వారా సమన్వయంతో పాటు శారీరకత్వం పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి స్థానిక శివ వీధిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి బి లక్కి రామ్,8 వ తరగతి విద్యార్థిని ఎండి ఆజాద్ ఫాతిమా విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వచ్చినందుకు మరియు నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నందుకు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్జెంటీనాలో ఆవిర్భవించినటువంటి జస్ట్ బాల్ క్రీడా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకత సాధించినదని మరియు ఛస్టో బాల్ క్రీడ ద్వారా అతిముఖ్యమైనటువంటి సమన్వయం, వేగం, దృఢత్వం పెరుగుతుందని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరూ ఈ క్రీడను పెంపొందించాలని, చాలా చాతుర్యంతో ఆడేటువంటి క్రీడ ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.ఈ క్రీడకు మన భారతదేశంలో సైతం ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని మరియు క్రీడల్లో రాణించిన వారికి తప్పనిసరిగా అవకాశాలు ఉంటాయని అభిప్రాయపడుతూ పాఠశాల స్థాయిలో నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే అప్పుడు ఫ్లోర్ శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో పంజాబ్ లో నిర్వహించినటువంటి జాతీయస్థాయి చెస్బోబాల్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి చెస్బో బాల్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాల చెందినటువంటి బి. లక్కిరాం, 9వ తరగతి మరియు ఎండి అజాజ్ ఫాతిమా, 8వ తరగతి అండర్ 14 బాల బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా జాతీయ స్థాయిలో నాలుగో స్థానాన్ని కైవసం చే సుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్చాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేసి భవిష్యత్తులో జరిగిబోయే మరిన్ని టోర్నమెంట్లలో అసమాన ప్రతిభతో ఘనవిజయాల పరంపరను కొనసాగించి రాష్ట్ర క్రీడా వైభవాన్ని చాటి చెప్పాలని ఆకాంక్షించారు. ఈ కా ర్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలియజేస్తూ మరిన్ని విజయాలను అందుకోవాలని కోరారు.

## జిఎంను కలిసిన హెచ్ఎంఎస్ నాయకులు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణను హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, శ్రీరాంపూర్ కమిటీ తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురువారం హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా కమిటీని అన్ని గనుల పిట్ కార్యదర్శులను జిఎంకు పరిచయం చేశారు. అనంతరం ఏరియాలో కార్మికుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి అనిల్ రెడ్డి, ఏరియా నాయకులు, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పందుల పెంపకం దారుడికి నోటీసులు జారీ.!



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలం కేంద్రంలోని రెండో వార్డు లో పందులు స్వైర విహారం చేస్తూ జనావాసాల పరిసర ప్రాంతాలను అపరిశుభ్రం చేస్తూ, పసి పిల్లలపై దాడులకు యత్నిస్తుండటంతో స్థానిక ప్రజలు ముత్తారం గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా స్పందించిన కార్యదర్శి విచారణ చేయగా రెండో వార్డు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న పందులు ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కేతిరి సదానందం, భూమేష్ లకు చెందినవిగా గుర్తించి అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి ని సంప్రదించి కేతిరి సదానందం, భూమేష్ లకు నోటీసులు జారీ చేస్తూ పందుల పెంపకం జనావాసాలకు ఇబ్బందులు కలగకుండా గ్రామ శివారులో నిర్వహించుకోవాలని సూచిస్తూ ఇకపై పందుల వలన గ్రామాలలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని పందుల యజమానులను హెచ్చరించారు.

# ఖాతాదారులకు, ప్రజలకు అవగహన సదస్సు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం లక్ష్మీ పూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఐశ్వర్య ఖాతాదారులు ప్రజలతో సమావేశమై అర్థిక లావాదేవీలు డిపాజిట్ ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ ఐశ్వర్య మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలపై రైతులు తమ ఖాతాల ద్వారా నగతు లావాదేవీలు జరపాలన్నారు.పంట పెట్టుబడుల నిమిత్తం బ్యాంకు రైతులకు రుణాలు ఇస్తుందని ,పంట విక్రయించిన అనంతరం వచ్చిన డబ్బులు బ్యాంకుల్లో భద్రపరచుకోవచ్చని తెలిపారు .సామాజిక భద్రత పథకాలు ,ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా ,ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన,ఎస్బిఐ జనరల్ బీమా చేసుకోవాలన్నారు .డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా కలిగే సౌకర్యాలు, డిజిటల్ బ్యాంకింగ్ సైబర్ భద్రత, అక్రమ లావాదేవీల ద్వారా కలుగబోయే నష్టాన్ని పరిమితం చేసుకోవడం, కార్డ్ లావాదేవీలకు పరిమితులు నిర్ణయించుకోవడం, దగా కోరు ఈ మెయిల్స్, కాల్స్, ఎస్ ఎం ఎస్ ల పట్ల జాగ్రత్త వహించడం, డిజిటల్ బ్యాంకింగ్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఖాతాదారులకు వివరించారు . ప్రజలందరూ సురక్షితమైన నగదు రహిత లావాదేవీలు చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలబక్తుల కిషన్ మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి గాయత్రి రంగు లచ్చ గౌడ్ రాస మల్ల సురేష్ పంచాయతీ కార్యదర్శి విజయ్ రాజు మగ్గిడి లక్ష్మి పాల్గొన్నారు.

# నూతన జనరేషన్‌కు మార్షల్ ఆర్ట్స్ అవసరం

### కరాటేలో లక్షెట్టిపేట విద్యార్థులు మెడల్స్ సాధించడం అభినందనీయం

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్ :** మారుతున్న సామాజిక పరిస్థితుల్లో నూతన జనరేషన్ కు మార్షల్ ఆర్ట్స్ ఎంతైనా అవసరమని, కరాటే పోటీల్లో లక్షెట్టిపేట్ విద్యార్థులు బంగారు, వెండి, కాంశ్య పథకాలు సాధించడం చాలా అభినందనీయమని డ్రాగన్ స్వోర్డ్ కుంగ్ ఫూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గురు నానక్ ఫంక్షన్ హాల్లో వివిధ విభాగాల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను అయన అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో అమ్మాయిలు ఉద్యోగం లేదా వివిధ పనుల రీత్యా ఒంటరిగా వేరే ఊళ్ళల్లో ఉండి పనిచేయాల్సి వస్తుందని, అమ్మాయిలకు పోకిరీల నుండి మార్షల్ ఆర్ట్స్ మాత్రమే రక్షణగా ఉండి, కాపాడుతుందన్నారు. అనంతరం వివిధ భాగాల్లో మెడల్స్ వచ్చిన విద్యార్థులను అయన అభినందించారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో కటాస్ విభాగంలో రాజ్ కుమార్, శివకుమార్, అనిరుద్, రిషిత్ వర్మ, మన్విత్, ఆశ్రిత్, అనాస్, మణిదీప్, నిఖిల్, అశ్విత్ లు గోల్డ్ మెడల్స్ సాధించారు. అదే విభాగంలో రిత్విక్ కుమార్ వెండి పథకం సాధించాడు. కాంశ్య పథకాలు సాధించిన వారిలో మేఘన, వరుణ్, సిరిలియశ్రీ, వినలియశ్రీలు ఉన్నారు. ఫైటింగ్ విభాగంలో రాజ్ కుమార్ వెండి పతకం సాధించాడు. హర్షవర్ధన్, అనిరుద్ కాంస్య పథకాలను సాధించారు. వెపన్స్ భాగంలో హర్షవర్ధన్ బంగారు పతకం సాధించాడు. పథకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ రాజమల్లు అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఎఐటియుసి అనుబంధం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సిర్ర దేవేందర్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా.గోపాల్ సింగ్ ను కలిసి నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు ఏరియా జిల్లాఖానా ఖానాపూర్ సి.హెచ్.సి బైంసా సి.హెచ్.సి ప్రభుత్వ ఆసుపత్రులల్లో పని చేస్తున్న శనిటేషన్ పేసెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులు ఎదురు కుంటున్న సమస్యలు వివరించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని అలాగే ఏరియా ఆసుపత్రి జిల్లా ఆసుపత్రి అవ్వడంతో దాదాపుగా 350 బెడ్స్ పెరిగినయి కాబట్టి వెంటనే కార్మికులను పెంచాలని విజ్ఞప్తి చేయడం తో సూపరింటెండెంట్ గోపాల్ సింగ్ స్పందించి మీ సమస్యలన్నిటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అనుబంధం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ( ప్రధానకార్యదర్శిలక్ష్మి జిల్లానాయకులుభోజన్నప ద్మస త్తమ్మ కార్మికులు,ఇందిరా,కి షోర్, గో దావరి పాల్గొన్నారు.

## కృత్రిమ గర్భధారణ వల్లే మేలు జాతి ఆడదూడలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పాడి రైతులు కృత్రిమ గర్భధారణ చేసుకోవాలని పశు వైద్యురాలు కళ్యాణి సూచించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు కృత్రిమ గర్భధారణ పై అవగాహన కల్పించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక పాల దిగుబడి రుగుతుందని, మేలుజాతి దూడలు జన్మిస్తాయని తెలిపారు. అనంతరంమండల పశు వైద్యాధికారి డాక్టర్ క ళ్యా ణి, రేఖరాణి,విఎ పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాఘవ మాట్లాడుతూ గోపాల మిత్ర ద్వారా 90% ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందాని దాని విలువ 675 రూపాయలు, కాని పాడి రైతులకు సబ్సిడీపై 250 రూపాయలకే, ముర్రా,సాహివాల్,గిర్,హెచ్. ఎఫ్,జేర్సీ, జాతులు అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భకోశం వ్యాధి చికిత్సలు38, కృత్రిమ గర్భధారణ.2 దూడలకు నట్టల నివారణ మందులు36 పశువులకు సాధారణ చికిత్సలు21 అందించారు. కార్యక్రమంలో గోపాలమిత్రులు సారయ్య,రాములు, పశుసంవర్ధక సిబ్బంది. వెంకటేష్ తో పాటు పాడి రైతులు పాల్గొన్నారు.

# జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్‌బాల్ సెలక్షన్స్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** డిసెంబర్ 14వ జడ్పీహెచ్ఎస్ కల్లడి స్కూల్‌లో జిల్లా సబ్‌జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్స్ సెలక్షన్స్ నిర్వహించటం జరుగుతుందని జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగామోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్‌లు తెలిపారు. రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ ఆదేశాల మేరకు పోటీలు నిర్వహించనున్నామని ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జనవరి 2025 హైదరాబాద్‌లో నిర్వహించే 2వ ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాలొగనే క్రీడాకారులు 01.01.20.10 పైబడి జన్మించిన వారై ఉండాలని జనన ధృవీకరణ పత్రంతో ఈనెల 14న శనివారం ఉదయం 10 గంటలకు జడ్పీహెచ్ఎస్ కల్లడి స్కూల్‌లో నిజామాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్‌కు రిపోర్టు చేయాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు 9642535535, 9440441757 ను సంప్రదించాలని కోరారు.

## కవిత బిసి లా మాట్లాడటం హాస్యాస్పదం

### నరేందర్‌గౌడ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ బిసిలను విస్మరిసుదని ఎమ్మెల్సీ కవిత హాస్యస్పదమని కాంగ్రెస్ ఒబిసిసెల్ జిల్లా అధ్యక్షులు రాజా నరేందర్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.బిసిలను వంచించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, పదేళ్ల పాలనలో రాజకీయంగా ఆర్థికంగా రాష్ట్రంలో బిసిలు వెనుకబడి పోయారని, కేవలం కొంతమందికి బర్లు గొర్రెలు చేప పిల్లల పంపిణీలలో కూడా విపరీతమైన అవినీతికి పాల్పడిన నీచ చరిత్ర బిఆర్ఎస్ నాయకులదన్నారు. కాంగ్రెప్‌ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే బిసిల అభ్యున్నతి కోసం ప్రణాళికలు రచిస్తుందని మంత్రివర్గంలో బిసిలకు పెద్దపీఠ వేస్తుందన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తి రిమాండ్

**ప్రజా పక్షం/గంభీరావుపేట :** మండలంలో మల్లారెడ్డిపేట గ్రామనికి చెందిన కందుకూల సుమలత తాళం వేసివున్న వారి ఇంట్లో మంగళవారం దొంగతనం జరిగిందని. స్థానిక పోలీస్ స్టేషన్ పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసికున్న పోలీసులు వేంటనే దర్యాప్తు చేపట్టి 24 గంటల్లోనే అదే గ్రామానికి చెందిన కందుకుల దస్తగిరి దొంగతనం చెసినట్టు గుర్తించి నిందితున్ని పట్టుకొని రిమాండ్ కు పంపినట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థినికి జిల్లా ప్రథమ స్థానం




**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో గ్రామీణ విద్యార్థినికి జిల్లా ప్రథమ స్థానం బహుమతి సాధించింది. తెలంగాణ గణిత ఫోరం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు హజరయ్యారు. మండలంలోని నేరేళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే ధర్మపురికి చెందిన రామెల్ల కృష్ణవేణి జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం దక్కించుకుంది. విద్యార్థిని గెలుపొందడం పై గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత రాణి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.